
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 27 ఏప్రిల్ 2025

# గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల పై పోలీస్ ఆరా తీసిన పోలీస్ కమీషనర్ అనురాధ

- ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి సిసిటిఎన్ఎస్ వర్షన్ 2 నూతన టెక్నాలజీ పోలీస్ అధికారులకు సిబ్బందికి అవగాహన ఉండాలీ
- రాబోవు రోజులలో సీసీటీఎన్ఎస్ డాటా ప్రకారమే రాష్ట్రస్థాయిలో, దేశస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్లు ఎంపిక
- గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి



మిగతా 8లో

## నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా పని చేయాలి: అదనపు కలెక్టరు గరిమ అగ్రవాల్



మిగతా 8లో

## యుజిసి పరీక్షా పకడ్బందీగా నిర్వహించాలి





మిగతా 4లో

## భూ భారతి చట్టం తో భూ సమస్యలు ఏర్పడవు
: జిల్లా కలెక్టర్.మను చౌదరి






మిగతా 4లో

## భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ
: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





మిగతా 5లో

# మహబూబ్ పాషా దర్గాను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ముర్షద్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా శనివారం నాడు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి ఆదేశాల మేరకు సదాశివపేట పట్టణ 8వ వార్డ్ లోని మహబుబు పాషా, ముర్షద్ దర్గా ఉర్సు సందర్బంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ పిల్లొడి విశ్వనాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, సాబేర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్, లడ్డు, వెంకన్న, మైనారిటీ నాయకులు షజీ, వసీం, ఖలీల్, తాహేర్, వాజిద్, లజార్, దిలిప్, మనీ, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వెల్టూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : వెల్టూరు గ్రామంలో శనివారం నాడు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మొహిద్దిన్, చోటు, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ చైర్మన్ రాజు, మాజీ ఎంపీపీ కృష్ణ, పార్టీ నాయకులు సురేష్, మధు, రమేష్, మురళి, పట్లోళ్ల రమేష్, చెన్నారెడ్డి, నయుం, మల్లేశం, పాండు, శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పులు

## లేకుండా చూడాలి : తాసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్: కొత్త ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని కొండాపూర్ తహసీల్దార్ అశోక్ కోరారు. శని వారం కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదు ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసిల్దార్ అశోక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటర్ లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, టీడీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్ యాదవ్, సిపిఎం నాయకులు రాజయ్య, నర్సింలు, బీఎస్పీ నాయకుడు దావిద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు


**-తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**
**-లారీల కొరత లేకుండా చూస్తాం..**
**: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ..**

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: రైతులు అధైర్య పడవద్దు అని, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని చివరి గింజల వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఐకెపి సెంటర్ తో పాటు, రోడ్లపై ఆరబోసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, అకాల వర్షాల వల్ల దాన్యం తడిసిపోయిందని రైతులు బాధ పడవద్దని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లారీల కొరత ఉందని తెలపడంతో ఆయన సివిల్ సప్లై శాఖ అధికారి తనుజ తో ఫోన్లో మాట్లాడి లారీల కొరత లేకుండా చూడాలని, రోజుకు మూడు లారీల చొప్పున పంపి ధాన్యాన్ని త్వరితగతిన కొనేలా చూడాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్ధం లక్ష్మి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు నాయకులు పూజల గోపికృష్ణ కలియ–ఎముద్దీన్ అంజిరెడ్డి మల్లారెడ్డి మాజీ సర్పంచ్ లు సదాశివరెడ్డి దేవయ్య, ఏవో నరేష్, డిప్యూటీ ఎమ్మార్వో రాజేశం, ఏఈఓ గీత తదితరులు పాల్గొన్నారు.

# సరదా ఈతకు వెళ్లి యువకుడి మృతి



మద్దూర్/మేజర్ న్యూస్ : సరదా ఈతకు వెళ్లి ఓ యువకుడు మృత్యువాత పడిన సంఘటన మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పెద్దమ్మ గడ్డకు చెందిన బింగి అఖిల్ (19) సంవత్సరాలు అనే యువకుడు మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామానికి చెందిన బంధువుల ఇంట్లో జరుగుతున్న పండుగ కోసం రావడం జరిగింది. శనివారం ఉదయం మర్మాముల పక్క గ్రామమైన సలకాపూర్ గ్రామంలోని గూడ శ్రీనివాస్ రెడ్డి అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో కి బంధువులతో కలిసి అఖిల్ ఈతకు వెళ్ళాడు. బంధువులు ఈత కొడుతుండగా తాను కూడా ఈత కొట్టడం కోసం బావిలోకి దిగాడు. తనకు ఈత సరిగా రాకపోవడంతో నీట మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాలను రప్పించి బావిలో నుంచి అఖిల్ మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం నూతదేహాన్ని చేర్యాల మార్చురీకి పంపించారు. మృతదేహం వద్ద బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

# రైతు వేదికల్లో సీఎం ఫోటోలను వెంటనే ఏర్పాటు చేయాలి

## -సంవత్సరంన్నర గడుస్తున్న ఏర్పాటు చేయకపోవడం దారుణం

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోటోలను వెంటనే ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు కేదారి సదాశివరెడ్డి, రాజ్ మహమ్మద్ లు అన్నారు. శనివారం రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలను ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఉన్న రైతు వేదికలలో రాష్ట్ర సీఎం ఫోటోతో పాటు, వ్యవసాయ శాఖ మంత్రి ఫోటోలు సైతం ఏర్పాటు చేశారని, కానీ సిద్దిపేట జిల్లాలో మాత్రం ఒక్క రైతు వేదికలో కూడా వారి ఫోటోలను ఏర్పాటు చేయకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల




నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఫోటోలను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రం, దేవేందర్ రెడ్డి, రాజమహమ్మద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మళ్లీ కేసీఆర్ నే కోరుకుంటున్నారు

## - 6వ వార్డు ఇన్చార్జ్ నాగుల విజయ్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 6వ వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీలో శనివారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసుకుపోయారన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు మళ్ళీ కేసీఆర్ నే కోరుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి పట్టణ ప్రధాన కార్యదర్శి నాసిర్, బిఆర్ఎస్ నాయకులు మంబి గారి ఆంజనేయులు, గంజి రమేష్, శ్రీశైలం, బాలు, జగదీశ్వర్, సంగమేశ్వర్, నాగరాజు,రాజు, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీల ఆధ్వర్యంలో శనివారం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా గోపాలస్వామి, రవికుమార్, లు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వారి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందన్నారు. వాటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటంలో లేబర్ కోడ్ లు అమలుకు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా ఇప్పుడు వాటి అమలు చేసే కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మిక హక్కుల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, సిఐటియు మండల కార్యదర్శి ఎండి షఫీ, సిపిఎం దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, నాయకులు అల్ల రమేష్, పిట్టల శేఖర్, బేజాడి మల్లారెడ్డి, వడ్డానం బాలరాజు, బియ్య మహేష్, ఆలేటి రాజయ్య, తిరుపతి, మేడిచెల్మి నవీన్, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరికలు



ములుగు మండల శ్రీరాంపూర్ గ్రామా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు ఎందల స్వామీ ముదిరాజ్ మరియు కాయిత హరివర్ధన్ నింగ మాదు నింగ గణేష్ అనంగళ్ళ నరేష్ యువకులు ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జహంగీర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు

**- ములుగు మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక.**

ఎందల స్వామీ మాట్లాడుతూ నాకు తెలిసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నాను కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేసి పేద ప్రజల ప్రక్షణ నిలబడి పనిచేస్తుంది అని ఎంతో ఆశించము ఇచ్చిన హామీలు అమలు చేయక ఫెయిల్ అయింది కాంగ్రెస్ పార్టీతో నాయం జరగదు కేవలం కేసీఆర్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని కెసిఆర్ గారి నాయకత్వంలో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా జడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్ ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్ కుమార్ భూపాల్ రెడ్డి బాలేష్ రావి శ్రీరాంపూర్ గ్రామా నాయకులు దాసరి కనకేష్ సుదర్శన్ చంద్రశేకర్ సిహెచ్ రాజు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో అకాల వర్షయి-తడిసిన ధాన్యం కుప్పలు

**- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడమే తప్ప కొనుగోలు చేసిన దాఖలు లేవు శుక్రవారం రాత్రి భారీ వర్షానికి ధాన్యం గొప్పలు తడిసిన ధాన్యం కుప్పలు**

తూప్రాన్ =మేజర్ న్యూస్ : తూప్రాన్ ప్రాథమిక వ్యవసాయ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు తూప్రాన్, రావెల్లి, తూప్రాన్ డబల్ బెడ్ రూమ్, నాగులపల్లి, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు తప్ప రైతులను పట్టించుకునే నాయకులు అధికారులు కరువయ్యారు, శనివారం తూప్రాన్ ఎమ్మార్వో కార్యాలయంలో తూప్రాన్ బిజెపి నాయకులు తో పాటు రైతులు వచ్చి ఎమ్మార్వో కార్యాలయం లో తడిసిన ధాన్యాన్ని చూపించి త్వరగా కొనుగోలు కేంద్రాల వద్ద సదుపాయాలు కూడా కరువయ్యాయి, కాబట్టి అమాలి కూలీలు లేకపోవడం వల్ల గతంలో ఇతర రాష్ట్రాల నుంచి బిఆర్ ఒరిస్సా రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చేవారు ఈ సంవత్సరం తూప్రాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప దేవాలయం ముందు కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభించారు కాబట్టి రైతులు పండించిన ధాన్యాన్ని శుభ్రం చేసుకొని కుప్పలు కుప్పలుగా కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులు పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చారు అనుకోకుండా అకాల వర్షం వల్ల తడిసి ముద్దయింది బిజెపి నాయకులు రైతులు కలిసి తూప్రాన్ ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసి రైతుల సమస్యలను వివరించారు,

**తూప్రాన్ ఎమ్మార్వో విజయలక్ష్మి వివరణ**

తూప్రాన్ అయ్యప్ప దేవాలయం వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన అక్కడ సదుపాయాలు సరిగా లేవని రైతులు బిజెపి నాయకులు కలిసి నాకు వివరించారు, వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాన్ని సరైన సదుపాయాలు కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని రైతులకు బిజెపి నాయకులకు నేను కూడా రైతు బిడ్డని కాబట్టి రైతుల సమస్యలు నాకు తెలుసు అని ఆమె పేర్కొన్నారు .రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మేము స్పందించి రైతు సమస్యలను నెరవేరుస్తామని ఆమె పేర్కొన్నారు. అలాగే తడిసిన ధాన్యాన్ని





కూడా ఐకెపి ధార కొనుగోలు చేస్తామని రైతులు అధర్యపడవద్దని ఎమ్మార్వో రైతులు బిజెపి నాయకులు మా సమస్యలను సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ నత్తిమల్లేష్. తాటి విట్టల్. మహేష్ గౌడ్. జానకి గౌడ్. రైతులు రత్నపురం యాదయ్య, స్వామి, మల్లేష్. మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టండి

## : సొప్పదండి విద్యాసాగర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

మేజర్ న్యూస్,నంగునూరు: రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు ఎండగట్టి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ పిలుపునిచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో శనివారం మండల స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో కాశ్మీరులోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన పౌరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీజేపీ సాధించేలా కృషి చేయాలని సూచించారు. బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. నంగునూరు మండల బీజేపీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడిగా చౌడిచర్ల వెంకట్రామిరెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోల సతీశ్ గౌడ్, బండి రాజు, ముడికె లక్ష్మణ్, నార్లపురం ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండి సతీశ్, పప్పు సురేందర్ రెడ్డి, పిల్లి కరుణాకర్, ముక్కెర శ్రవణ్ కుమార్, కోశాధికారిగా బూరుగు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులుగా అచ్చిన రవి, కలకుంట్ల స్వామి,భూక్య కృష్ణ, సయాద్ రమేశ్, కార్యవర్గ సభ్యులుగా పంగ నరసింహారెడ్డి, మంత్రి కొమురయ్య, ఇంద్రసేనారెడ్డి, వస్తాదిల యాదగిరి, బంగారం గణేశ్, ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా డాబోయిన మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా జ్యోతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షునిగా పులిగిల్ల లింగప్రసాద్, కిసాన్ మోర్చా అధ్యక్షునిగా జీడిపల్లి రజనీకర్ రెడ్డి, ఎస్సీ దళిత మోర్చా అధ్యక్షునిగా బెండల



రాజలింగం, ఎస్టీ దళిత మోర్చా అధ్యక్షునిగా మాలోతు రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ గా గుగులోతు మహేశ్ నాయక్, మండల అధికార ప్రతినిధిగా నిమ్మ అక్షిత్ రెడ్డి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బీజేపీ జిల్లా నాయకులు వాసర యాదమల్లు, పరకాల తిరుపతిరెడ్డి, పేరాల తిరుపతిరావు, పప్పు సురేందర్ రెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

## : బి ఆర్ ఎస్ నాయకులు వినోద్



కొండాపూర్ మేజర్ న్యూస్: నేడు జరగబోయే చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని బి. ఆర్. ఎస్ జిల్లా నాయకులు వినోద్ నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసమే ఏర్పాటైన పార్టీ బి ఆర్ ఎస్ అని తెలంగాణ స్తిత్వం కోసం తెలంగాణ అభివృద్ధి కోసం దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిపిన కేసీఆర్ గారికి మద్దతు తెలిపి సభను విజయవంతం చేయాలని అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

## : మాజీ ఎమ్మెల్యే

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని సంగారెడ్డిపేట గ్రామానికి చెందిన రవీందర్ ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 16, 500 రూపాయలను శనివారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లబ్ధిదారునికి అందజేశారు... అనంతరం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.. కొత్తపేట గ్రామానికి చెందిన శంకరయ్య.. పరమేశ్వర్ రెడ్డి.. తదితరులతో పాటు దాదాపు 100 మందికి పైగా బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. సురేష్ గౌడ్ సుభాష్ పరమేశ్వర్ రెడ్డి సాయి రెడ్డి సాయిలు శ్రీనివాస్ సంగయ్య మొగులయ్య రాములు శంకర్ గోపాల్ నర్సింలు రమేష్ బీరప్ప విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన కళ్ళ రాజు,కు 24 వేలు, నిజాంపేట, కు చెందిన మ్యాదరి శ్రీరాములు,కు18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్,నసీరుద్దీన్, యువజన నాయకులు వినోద్ నాయక్,కొమ్మాట సత్యనారాయణ,శ్రీనివాస్ నాయక్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, రవీందర్ రెడ్డి,రాజేందర్ గౌడ్,స్వామి,సుధం మల్లేశం,కుర్మ మల్లేశం, ఉపేందర్,రాజు,మల్లేశం,నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ బహిరంగ సభ

## గోడ పత్రిక ఆవిష్కరణ




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చల్మెటి నాగరాజు, మాజీ ఎంపిటిసిపున్న వెంకటస్వామి, లచ్చపేట రాములు గౌడ్, రంజిత్ గౌడ్, బండారి తిరుమలయ్య, ఫాజిల్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం తో భూ సమస్యలు ఏర్పడవు : జిల్లా కలెక్టర్.మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం ఇంతకు ముందు ఉన్న వ్యవస్తలో ఉన్న లోటుపాట్ల దృష్టిలో పెట్టుకుని రైతులు పట్టెదార్ల ఇబ్బందులు, సంవత్సరాలు తిరిగి నా పరిష్కారం కానీ సమస్యలు సైతం నిర్ణిత సమయము లో పరిష్కరించాలని ప్రభుత్వ ఈ చట్టం తీసుకురావడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శనివారం రోజున జిల్లా పరిధిలోని కొండపాక మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలకి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై





సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇక్కడ విచ్చేసి రైతులు, పట్టెదార్లు, ప్రజాప్రతినిధులు యొక్క సలహాలు సూచనలు అందించిన ప్రతిదీ ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డివో చంద్రకళ, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, తహసిల్దార్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ మీరాబాయి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదోవ అంగన్వాడి సెంటర్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ మీరాబాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న ఐదేళ్లలోపు చిన్నారులకు ఆమె ప్రోగ్రెస్ కార్డులు అందజేసి తల్లిదండ్రుల సమక్షంలో గ్రేడ్లు ప్రకటించారు. ప్లే స్కూల్ తరహాలో అంగన్వాడి సెంటర్లలో పిల్లలను చేర్పించేలా టీచర్లు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, భూలక్ష్మి, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఏటీఎం సేవలు ప్రారంభం



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో హిటాచి కంపెనీకి చెందిన ఏటీఎం సేవలను వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల మండలమైన మద్దూరు మండల కేంద్రంలో ఇన్నాళ్లు ఏటీఎం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఏటీఎం ఏర్పాటుకు ముందుకు వచ్చి నా హిటాచి కంపెనీ వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఏటీఎం సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయిని మనోహర్ బూరుగు నరసింహులు, దామెర మల్లేశం, బొప్ప నాగయ్య, బూర్గు రాజు, అల్ల శ్రీశైలం, రాచకొండ సాయిలు,అర్చకులు పానుగంటి తిరుపతయ్య, పిడిశెట్టి రాజు, శేఖర్ సంజీవులు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేబర్తిలో పహల్గాం మృతులకు నివాళులు



మద్దూర్/మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామ యువకుల ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఉగ్ర దాడిలో మృతి చెందిన అమరవీరులకు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఉగ్రవాదులను దేశం నుంచి తరిమేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యుజిసి పరీక్షా పకడ్బందీగా నిర్వహించాలి

సిద్ధిపేట , ప్రతినిధి మేజర్ న్యూస్ : మే 4 న యుజిసి నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర విద్యాశాఖ మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారులు సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్లతో న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మే 4 న నిర్వహించనున్న యుజిసి నీట్ పరీక్ష పగడ్బందీ నిర్వహణపై తగు సలహాలు, సూచనలు జారీ చేశారు. అభ్యర్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు






చేసి, అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తుతో పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను అన్ని విధాలుగా సిద్ధం చేసి ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కలాలి సాయ గౌడ్ అకస్మాత్తుగా మరణించడంతో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి తల్లి, భార్యా, పిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పారు.. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, సీనియర్ నాయకులు సిద్ధ మాణిక రెడ్డి, భూత్కూరి సుభాష్, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ దత్తు, యాకూబ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, రాజు గౌడ్, సురేందర్ గౌడ్, అమర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

## డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పుల్కల్ మేజర్ న్యూస్బీ చౌటకూర్ మండల పరిధిలో గల బద్రిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో DCMS- . ద్వారా'వరికొనుగోలు" కేంద్రాన్ని మన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యుల ఆదేశానుసారం ప్రారంభించడం జరిగింది ఇందులో భాగంగా గ్రామ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభం చేశారు సర్పంచుల ఐక్య వేదిక మాజీ అధ్యక్షుడు అందోల్ కృష్ణ , గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 500 లకే వంటగ్యాస్, మహిళలకు ఫ్రీ బస్ ఉచిత కరెంట్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, వంటి పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని కొనియాడారు అలాగే గ్రామ రైతుల సమస్యలను తెలుసుకొని కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినయ్, మహేష్ గౌడ్, గ్రామ మహిళలు ఎమ్. లక్ష్మీ,వెంకటమ్మ, విజయమ్మ, నాగమణి, డి. లక్ష్మీ, సి. శిరీష, సి. మమత, సి. లక్ష్మీ , ఎమ్. నాగరాజ్, చెన్నయ్య,సి. రాము. కిష్టయ్య, కుమార్, శివకుమార్, యాదయ్య, బి. రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల శ్రేయస్సు కోసమే భూభారతి చట్టం : కలెక్టర్ ఎం.మను చౌదరి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : భూసమస్యలు పరిష్కరించాలన్నే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం 2025 తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు.



శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో భూభారతి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి,జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టం గురించి క్లుప్తంగా వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మాట్లాడుతూ...గతంలో ఎంతో మంది భూసమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని గతసంవత్సరం నుండి సుధీర్ఘకాలం ప్రభుత్వం మేధావులు, ప్రజలు,ఇతలరులందరితో చర్చించి సలహాలు,సూచనలు స్వీకరించి అసెంబ్లీలో ప్రవేశపెట్టి 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈభూభారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రోగ్రామ్గా తీసుకొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది.దానిని పరిశీలించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రెవెన్యూ సదస్సులో నిర్వహించే ప్రజలను సమస్యలపై ఆర్జీలను స్వీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేబట్టపోతుందని తెలిపారు. ఈచట్టంలో అందరికీ అనుకూలంగా ఉండడం కోసం కొన్ని మార్పులు చేశారు.సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూవిక్రయాలు జరిగిన వాటి గూర్చి భూభారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారు.దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారు.రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈచట్టం లో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి,ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈచట్టం లో కల్పించారు.దీనివల్ల గతంలో కోర్టు పోయే కేసులు 99 శాతం జిల్లాలోనే పరిష్కారం అవుతాయి.భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లాలో ఆర్డీవో, అదనపు కలెక్టర్,కలెక్టర్ స్థాయిలో జరుగుతాయి.గతంలో అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూములను కూడా భూభారతి చట్టం ద్వారా తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని అవకాశం ఉందని అన్నారు.అసైన్మెంట్ భూముల లబ్దిదారుల హక్కులు మరియు హక్కుల మార్పిడికి సంబంధించి పూర్తి వివరాలను, సాదా బైనమా ద్వారా కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్ ఇందులో పొందుపరచడం జరిగిందని అన్నారు. ఈభూభారతి అవగాహన సదస్సుల ద్వారా వచ్చిన సలహాలను,సూచనలను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని అన్నారు.

మనిషికి ఆధార్ భూమికి భూదార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు జీపిఆర్లో ఎస్ లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఉంచడంలో ఈచట్టం భూదార్ కార్డ్ ఉపయోగపడుతుందని దీని ద్వారా భూఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు.భూసమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూభారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పైకలెక్టర్ వద్ద,కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని,గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని,నేడు ఆఅవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్,రైతు ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈచట్టంలో ఉంది. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,గజ్వె ఆర్డిఓ చంద్రకళ,డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ సుజాత ఎంపీడీవో రాంప్రసాద్,మాజీ సర్పంచ్ జయంతి నరేందర్ రెడ్డమైన రవీందర్ మాజీ సర్పంచ్ నవీన్ కందూర్ ఐలయ్య కొప్పునూరు వీరేశం నరసింహా చారి కొంతం కరుణాకర్ ఇతర ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ

**- పారదర్శకత, జవాబుదరితనమే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం**

**- రైతులకు అత్యంత ప్రతిష్టాత్మకమైనది భూభారతి చట్టం : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

పటాన్ చెరు/రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : భూ భారతి (భూమి హక్కుల చట్టం-2025)ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్, రామచంద్రాపురం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్, అమీన్ పూర్ మండలం సంబంధించి బాలాజీ కన్వెన్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. పటాన్ చెరు అంబేద్కర్ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి, నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... భూభారతి చట్టంతో అధికారుల వికేంద్రీకరణ జరిగిందని, పారదర్శకత జవాబుదారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. భూసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరాలన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చరాని, భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. భూభారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం భూ భారతి చట్టంతోపాటు, నియమ నిబంధనలు ఒకేసారి తయారు చేసిందని, రికార్డుల నిర్వహణ, సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామ, పౌతి వంటి అంశాలను కలెక్టర్ వివరించారు. ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో



రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ప్రజలందరికీ ఉచిత న్యాయ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంతకు ముందు ఉన్న చట్టంలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, పటాన్ చెరు, అమీన్ పూర్, రామచంద్రాపురం మండలాల తహశీల్దార్లు రంగారావు, సంగ్రం రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు రైతు సంఘు నాయకులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ

## : తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి



తూప్రాన్ మండలం గుండ్రేడ్పల్లి. వెంకటయ్య పల్లి గ్రామాల్లో శనివారం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ధాన్యం కుప్పలను తూప్రాన్ ఎమ్మార్వో విజయలక్ష్మితో కలిసి కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ధాన్యం ధాన్యం నాణ్య తను పరిశీలించారు అనంతరం తూకం విధానం పరిశీలించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్దని రైతులు పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని మరియు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రేమ్ కుమార్ సిబ్బంది. ఐకెపి సెంటర్ వాళ్లు రైతులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని

## తహసిల్దార్ అశోక్





కొండాపూర్ మేజర్ న్యూస్: కొత్త ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని కొండాపూర్ తహసీల్దార్ అశోక్ కోరారు. శనివారం కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదు ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసిల్దార్ అశోక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటర్ లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, టీడీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్ యాదవ్, సిపిఎం నాయకులు రాజయ్య, నర్సింలు, బీఎస్పీ నాయకుడు దావిద్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన రాజకుమార్ పాటిల్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల్ తడ్కల్ మండల సాధన సమితి సభ్యుడు రాజ్ కుమార్ పాటిల్ శనివారం ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షం లో టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి రాజ్ కుమార్ కి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా రాజ్ కుమార్ భూపాల్ రెడ్డి నీ శాలువా కప్పి సన్మానించారూ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గతంలో తడ్కాల్ మండలకేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి జీఓని కూడా తెచ్చాను అని ఈ చేతకాని ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యామ్ రావు పాటిల్, మాజీ సర్పంచ్ వెంకటేశం ఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, బాలాజీ పాటిల్ జ్ఞానేశ్వర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హిమగిరుల్లో అన్న ప్రసాద వితరణకు తరలిన ఆహార పదార్థాల వాహనాలు

### - జెండా ఊపి ప్రారంభించిన స్థానిక మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు



సిద్దిపేట,మేజర్ న్యూస్ : కేదార్నాథ్ అన్నదాన సేవా సమితి సిద్దిపేట వారి ఆధ్వర్యంలో కేదార్నాథ్ యాత్రలో తెలుగు వారి వంటలు రుచి చూపిస్తూ రెండు నెలల కాలం ఉచితంగా అన్న ప్రసాదాన్ని అందించడం చాలా గర్వించదగ్గ విషయమని కేదార్నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులను అభినందించారు స్థానిక మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు.శుక్రవారం సాయంత్రం సిద్దిపేట పట్టణంలోని స్థానిక శ్రీ శరభేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కేదార్నాథ్ యాత్రలో అన్న ప్రసాద వితరణలో ఉపయోగించు ఆహార పదార్థాలు తీసుకువెళ్లే లారీలకు పూజా కార్యక్రమం నిర్వహించి జెండా ఊపి లారీలను కేదార్నాథ్ కు పంపించారు కడవేర్గు మంజుల రాజనర్సు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అందరూ గర్వించే విధంగా కేదార్నాథ్ యాత్రలో ఒక సంస్థ ద్వారా ఉచితంగా అన్న ప్రసాదాన్ని అందించడం ఆ సంస్థ నిర్వాహకులు సిద్దిపేట ప్రజలు కావటం తమ ప్రాంతానికి ఎంతో గర్వకారణమన్నారు.గత ప్రభుత్వ హయాంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం,సూచనల మేరకు కరీంనగర్లో ధర్మపురి గోదావరి పుష్కరాల్లో కూడా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశామని కేదార్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు చీకోటి మధుసూదన్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్ రావు కూడా తమకు సహకరిస్తున్నారని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రజలకు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఫారుఖ్ హుస్సేన్, రాజనర్సు,వేలేటి రాధాకృష్ణ శర్మ, అన్నదాన సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అయితా రత్నాకర్,శరభయ్య, కాశీనాథ్,నవీన్ కుమార్,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం

### గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒంటేరు నరేందర్ రెడ్డి
### 50 శాతం సబ్సిడీపై మహిళా రైతులకు పంపిణీ
### - సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు నర్సారెడ్డి,
### : గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి






గజ్వేల్ మేజర్ న్యూస్: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ లతో కలిసి మండల పరిధిలోని 9 మంది మహిళా రైతులకు రోటోవేటర్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో 14 రోటోవేటర్లు మంజూరి కాగా, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా రైతులను ప్రోత్సహించే క్రమంలో ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయ యంత్రాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుండగా, ఈ అవకాశాన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ కూలీల కొరత అధిగమించడం, అధిక దిగుబడులు సాధించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుండగా, రబీ సీజన్ దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రతిచోట వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అక్కారం యాదగిరి, నాయకులు సుఖేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, రేగోండ గౌడ్, జహీర్, ఎక్బల్, రమేష్ గౌడ్, శివారెడ్డి, వూడేం శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, శ్రీగిరిపల్లి కుమార్, దప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వనమ యాదయ్య మృతదేహం అడవిలో లభ్యం: ఎస్ ఐ...పరశురాం



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : ఈనెల 14 న రాత్రి ఇంటికి రావలసిన వనమ యాదయ్య ఇంటికి రాలేదు దానితో అతని భార్య వనమ బుజ్జమ్మ అంతా వెతికిన తర్వాత తన భర్త కనిపించడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నెల 16 న ఫిర్యాదు చేసింది. దానితో మిరుదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసినారు అతని యొక్క స్థానం తెలుసుకోవడానికి అతని వద్ద ఫోను లేకపోవడంతో వివిధ రకాలుగా వెతికిన ప్రయోజనం కనిపించలేదు .శనివారం రోజున మిడిదొడ్డి గ్రామ శివారులో గల చిటాయికుంట కొమ్ము వద్దగల మిరిదొడ్డి అడవి ప్రాంతంలో వేటగాళ్లు అటువైపుగా వేటకు వెళ్లి అక్కడ ఉన్న శవాన్ని చూసి మిరుదొడ్డి గ్రామ ప్రజలకు సమాచారం అందించారు. దానితో వారి కుటుంబ సభ్యులకి సమాచారం అందగా వెళ్లి చూసేసరికి అక్కడ ఉన్న మృతదేహం వనమ యాదయ్యగా గుర్తించి తదుపరి దర్యాప్తు నిమిత్తం పంచనామా నిర్వహించి శవమును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ ఐ పరశురాం తెలిపారు.

## ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపాలి నందకిషోర్ శర్మ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ పహాల్గాం దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందకిషోర్ శర్మ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో విలేకరులతో అయన మాట్లాడుతూ,... పహల్గంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలాహేయమైనా చర్య ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని మన ప్రధానమంత్రి మోడీ చర్యలు చేపడతారని ఆశిస్తూ ఈదాడిలో ప్రాణాలు కోల్పోయిన అందరికీ వారి ఆత్మకుశాంతి చేకూరాలని అన్నారు.

## ఉపాధి కూలీల హాజరు పెంచాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఉపాధిహామీ పనుల్లో కూలీల హాజరుశాతం పెరిగేలా ఈజిఎస్ సిబ్బంది, గ్రామకార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి ఎంపీడీఓ విట్టల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఈజిఎస్ సిబ్బంది, గ్రామకార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. నర్సరీల నిర్వాహణ, తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు అవగాహున కల్పించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఈజిఎస్ ఏపిఓ సంతోష్కుమార్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సర్వే కొనసాగుతోంది. పెద్దశంకరంపేట మండల కేంద్రంలో 135 ఇళ్లు మంజూరయ్యాయి. గతంలో ధరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ల వద్దకు అధికారులు శనివారం వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించి, వివరాలను నమోదు చేస్తున్నారు. అర్హులైన వారికి ఇళ్ల కట్టడంపై అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ షకీల్, గ్రామకార్యదర్శి వెంకటరాములు, సిబ్బంది నందు తదితరులున్నారు.

## 30న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక జిన్నారం ఎంపీడీవో అరుణ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న యువకులకు ఈ నెల 30వ తేదీన మండల పరిషత్తు కార్యాలయంలో ఉదయం 11 గంటలకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో అరుణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు సమక్షంలో ఎంపిక ప్రక్రియ చేపడతామన్నారు. దరఖాస్తుదారులు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడి బాధితులకు నివాళి

## నారెడ్కో తెలంగాణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి బాధితులకు నివాళులర్పిస్తూ నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖ సంస్థ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించింది, దాని పేరు దుఃఖంలో, ఆవేశంలో, సంఘీభావంలో. బసవతారకం, ఇండో అమెరికన్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న కేబీఆర్ పార్క్ పార్కింగ్ లాట్ వద్ద ప్రారంభమైన మార్చ్ జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వద్ద ముగిసింది.ఈ శాంతియుత మార్చ్ లో జూబ్లీహిల్స్ వాసులు, (నారెడ్కో) తెలంగాణ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయసాయి మేకా,ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, కాళీ ప్రసాద్ దామెర, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ లయన్ వై కిరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఆర్.వెంకటేశ్వరరావు, ఇతర సీనియర్ సభ్యులు ఉన్నారు. ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఐక్యత, శాంతి స్థాపన గురించి ప్రదర్శనలో క్రింది సందేశాలతో కూడిన ప్లకార్డులను పట్టుకుని బాధితులకు సంతాపం తెలిపేందుకు, హింసకు వ్యతిరేకంగా గళం విప్పేందుకు కలిసి నిలబడదాం. కొవ్వొత్తి వెలిగించండి. ఒక జీవితాన్ని గౌరవించండి. శాంతి కొరకు మాట్లాడండి,. ఈ సందర్భంగా నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయసాయి మేకా మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి కేవలం అమాయకుల జీవితాలపై జరిగిన దాడి మాత్రమే కాదని, మానవత్వం, శాంతిపై జరిగిన దాడి అన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా దుఃఖంలో, ఆగ్రహావేశాలతో, బాధితులకు, వారి కుటుంబాలకు అచంచలమైన సంఘీభావం తెలుపుతున్నాం. నారెడ్కో తెలంగాణ కేవలం భవనాల ద్వారానే కాకుండా, కష్టకాలంలో కరుణ, సమిష్టి శక్తి ద్వారా సమాజాలను ముందుకు తీసుకు వెళ్లాలని నమ్ముతుంది అన్నారు. నారెడ్కో తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కొవ్వొత్తుల ఊరేగింపు కేవలం దుఃఖ వ్యక్తీకరణ మాత్రమే కాదు, శాంతి, ఐక్యత చీకటి క్షణాల్లో ఒక్క చిన్న జ్వాల కూడా ఆశను రేకెత్తించగలదు. నారెడ్కో తెలంగాణ బాధితులకు సంఘీభావంగా నిలుస్తుంది, హింస, భయంపై శాంతి కరుణ ఎల్లప్పుడూ విజయం సాధించాలనే మా నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుందని తెలిపారు.

## అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.ఎస్. ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరుమీద వివిధ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని,కుటుంబ సభ్యుల,మిత్రుల ,ప్రభుత్వ ఉద్యోగుల ప్రోత్సహంతో మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు భగవంతుడికి ఎంతో రుణపడి ఉంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్,జిల్లా సభ్యులు ముఖీమ్ ఖురేషి,పి.ఆర్.ఓ.మహ్మద్ వహీద్,చంద్రశేఖర్,ఉస్మాన్ అలీ, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్,వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని డివిజన్ ల నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పిలుపునిచ్చారు. శనివారం ఓ సమావేశంలో కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ ఈ సభను మన ఇంటి పండుగగా భావించి పార్టీ శ్రేణులు అందరూ సభకు తరలి రావడంతో పాటు పార్టీ సానుభూతిపరులను పనులను సభకు తరలించాలని పార్టీ శ్రేణులను కోరారు. పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేసే ప్రతి కార్యకర్తకు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అన్నారు.



## పరుపునకు మంటలు అంటుకొని ఊపిరి ఆడక చిన్నారి మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: దొంగల కోసం పెట్టిన మస్కిటో కాయలు ప్రమాదవశాత్తు తరువుపై పడి అంటుకొని పొగకు ఊపిరాడక ఓ చిన్నారి మృతి చెందిన ఘటన పెద్ద అంబర్పేట్ భువనేశ్వరి కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో నివాసం ఉంటున్నాను అబ్దుల్ ఖాదర్ జిలాని, ఫజియా బేగంకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు. శుక్రవారం రాత్ర జిలాని తన పెద్ద కొడుకు అర్హాన్, పెద్ద కూతురు ఆఫియా కలిసి హాల్లో నిద్రిస్తున్నారు. భార్య ఫౌజియా బేగం అబ్దుల్ రెహమాన్ (4), అతిఫా కలిసి బెడ్ రూమ్ లో పడుకున్నారు. ఈ క్రమంలో దోమల కోసం పెట్టిన మస్కిటో కాయిల్ ప్రమాదవశాత్తు బెడ్రూంలో పడుకున్న పిల్లల పరువుపై పడి మంటలను పెద్ద మొత్తంలో పొగ చేరుకోవడంతో రెహమాన్ స్పాట్లోనే చనిపోయాడు. కూతురు అతిఫా ఆరోగ్యం విషమించడంతో నీలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ మేరకు హయత్నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పెహల్గాం ఘటన క్షమించరానిది

- హత్యాకాండకు పాల్పడిన ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి : చాడా వెంకట్ రెడ్డి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు
- బాధిత కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి : కృష్ణ ప్రసాద్ భారత జాతీయ ఉద్యమ జాతీయ కన్వీనర్





సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెహల్గాం లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నెక్లెస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టెర్రరిస్టు మూకలు ఒక పథకం ప్రకారము ఎప్పుడు లేని విధంగా పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని 28 మంది అమాయకులను చంపడాన్ని యావత్ ప్రపంచం ఖండిస్తున్నదనీ అన్నారు. ఎటువంటి మానవత్వం లేకుండా అత్యంత దారుణంగా ఉగ్రవాదులు జరిపిన ఈ మానవ హననం క్షమించరాని నేరం. ఈ దాడులకు పాల్పడిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మారణ హోమం జరిపిన ఉగ్రవాదులను శిక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. నిఘా సంస్థలు దాడులు జరిగే అవకాశం ఉందని చెప్పినప్పటికిని పర్యాటకులకు రక్షణ కల్పించకపోవటం దారుణం. ఉగ్రవాదులు జరిపిన ఈ దాడిని ప్రజలందరూ ఖండిస్తూ ముందుకు రావటం మన ఐక్యతకు నిదర్శనం.కానీ సంఘ పరివార్ శక్తులు ఉద్దేశపూర్వకంగా ముస్లిం మతానికి సంబంధించిన సమూహం పట్ల విద్వేషాలు రెచ్చగొడుతూ సోషల్ మీడియాలో ప్రకటనలు గుప్పిస్తూ ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో యావత్ భారత సమాజమంతా చైతన్యంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. పుల్వామా సంఘటన జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం పైన అనేక ఆరోపణలు రావడం జరిగింది. ఆరోజు ఈ ఉగ్రవాద సంస్థల పట్ల కఠినంగా వ్యవహారం చేసి ఉండి ఉంటే పహల్గాం లాంటి సంఘటన జరిగేది కాదు. సైనికుల, ప్రజల ప్రాణాలతో బిజెపి ఓట్ల రాజకీయాలు మానుకోవాలి అని అన్నారు.దాడిలో మరణించిన కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము కల్పించి వారినీ ఆదుకోవాలి .అదేవిధంగా క్షతగాత్రులుగా ఉన్నటువంటి వారికి మెరుగైన వైద్య సదుపాయము కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉగ్రవాద దాడితో టూరిజం పై ఆధారపడి బతికే కాశ్మీర్ ప్రజల ఆర్థిక పరిస్థితి దారుణంగా దెబ్బతినే అవకాశం ఉన్నది. ఉగ్రవాద దాడుల నుంచి అనేకమందిని కాపాడటానికి ప్రయత్నం చేసి చనిపోయిన సయ్యద్ ఆదిల్ షా స్ఫూర్తి తో కాశ్మీరీ ముస్లిం యువత ఉగ్రవాదాన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి నెలకొల్పాలంటే అక్కడి ప్రజల మనసులను గెలవాలి వారికి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలి.ఈ సమయంలో భావోద్వేగ ప్రకటనలకు భారత ప్రభుత్వం దూరంగా ఉండి సమస్య పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలతో ఒత్తిడి తీసుకొచ్చి ఈ ఉగ్రవాద నిర్మూలనకు కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి స్టాలిన్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, సలీం ఖాన్ ఉమర్ ఖాన్, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి మునీర్ పటేల్,డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహమూద్,నరసింహ, కళ్యాణ్,అనిల్, లతీఫ్, నాయకులు హేమంత్, ఎఐటియుసి నాయకులు జంగయ్య భాస్కర్ , సత్యనారాయణ , కృష్ణ, అరుణ్ , వంశి,ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కొంపల్లి, మేజర్న్యూస్ః ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మనస్తాపం చెంది ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేట్బషీరాబాద్ పోలీసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై మహేశ్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు టీ. నాగ దుర్గాస్వామి(40), తండ్రి పేరు సత్యనారాయణ జొమాటోలో ఫుడ్ డెలివరీ బాయ్గా పని చేస్తుండేవాడని, ఈ నెల 25న ఉదయం సుమారు 8 గంటల సమయంలో రిమైటెడ్ డెలివరీ పని గురించి తన బైక్పై తన ఇంటి నుండి అనగా శ్రీ సాయి ఎలైట్ అపార్ట్మెంట్ వామనపురి కాలనీ కుత్బుల్లాపూర్ నుండి వెళ్ళాడని, సాయంత్ర వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదని, అతని భార్య టి. నాగలక్ష్మి ఎన్ని కాల్స్ చేసిన సమాధానం రాలేదని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 26న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో బొల్లారం రోడ్డులోని ఓ చెట్టుకు నాగదుర్గాస్వామి ఉరి వేసుకున్నట్లు స్థానికులు సమాచారం అందించడం జరిగిందన్నారు. మృతుడు నాగదుర్గాస్వామి ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్వరెడ్డి తెలిపారు. కాగా మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులోని నర్సాపురంకు చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు.

# నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా పని చేయాలి: అదనపు కలెక్టరు గరిమ అగ్రవాల్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వాతావరణ మార్పులు , తరిగిపోతున్న నీటి వనరుల నేపథ్యంలో, జిల్లాలో నీటి కొరత ఏర్పడకుండా జిల్లా స్థాయిలో వాచ్‌డాగ్ కమిటీలు పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. శనివారం ఐడి ఓసి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ జిల్లా స్థాయి వాచ్‌డాగ్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీటి వనరులు తరిగిపోతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా కమిటీ పనిచేయాలని సూచించారు. జిల్లాలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పై సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడానికి ముందుగానే 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ ప్లాట్ ఏరియా ఉన్న అన్ని భవనాలు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కలిగి ఉండాలని. అదేవిధంగా 10 వేల చదరపు మీటర్లు మరియు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న భారీ భవనాలలో అలాగే 100 మరియు అంతకంటే ఎక్కువ యూనిట్లు ఉన్న గ్రూప్ హౌస్‌లకు వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్‌లను కలిగి ఉండేలా చూడాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్ లు, ప్రభుత్వ హాస్టల్ లో మరియు అన్ని ప్రభుత్వ భవనాలు, కార్యాలయాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను ఏర్పాటు చేయాలని, జిల్లాలో వాచ్‌డాగ్ కమిటీలు ఎల్లప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎక్కువ నీరు వృద్ధా జరిగే ప్రదేశాలు, భవనాలను గుర్తించి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ స్థానిక సంస్థలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ సర్వే నిర్వహించి నివేదికను అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట వాల్టా చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రజలకు నల్లాల ద్వారా మంచినీటి అందించాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, నీటి సమస్య అధికంగా ఉండబోతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు చైతన్య పరచాలన్నారు. ఏప్రిల్ నెలతో ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ముగిసిపోతున్న నేపథ్యంలో అధికారులు వచ్చిన దరఖాస్తులపై చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఎల్-1



అనుమతులు త్వరగా పూర్తి చేసి పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఎల్ 2, ఎల్ 3 లపై చర్యలు తీసుకోవడంతో ఆలస్యం లేకుండా చూడాలన్నారు. పెండింగ్ అధికంగా ఉన్నచోట అదనపు సిబ్బందిని నియమించుకొని త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ కమిషనర్ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల పై పోలీస్ అధికారులతో ఆరా తీసిన పోలీస్ కమీషనర్ అనురాధ

◆ ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి ◆ సిసిటిఎన్ఎస్ వర్షన్ 2 నూతన టెక్నాలజీ పోలీస్ అధికారులకు సిబ్బందికి అవగాహన ఉండాలి ◆ రాబోవు రోజులలో సీసీటీఎన్ఎస్ డాటా ప్రకారమే రాష్ట్రస్థాయిలో, దేశస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్లు ఎంపిక ◆ గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని పోలీస్ కమీషనర్ అనురాధ శనివారం రోజున కమీషనర్ కార్యాలయంలో సిద్ధిపేట డివిజన్ స్థాయి పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసిటిఎన్ఎస్ వర్షన్ 2 నూతన టెక్నాలజీ గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తప్పకుండా అవగాహన ఉండాలని తెలిపారు. రాబోవు రోజులలో సీసీటీఎన్ఎస్ డాటా ప్రకారమే రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్లు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను అన్ని కోణాలల్లో టెక్నాలజీ ఉపయోగించి ఫైనల్ చేయాలని సూచించారు. టార్గెట్ కు మించి కేసులు పరిశోధనలో ఉండకుండా డిస్పోజల్ చేయాలని సూచించారు, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను అన్ని కోణాలల్లో టెక్నాలజీ ఉపయోగించి ఫైనల్ చేయాలని అన్నారు. ఎస్ఓపి ప్రకారం గంజాయి కేసులు ఇన్వెస్టిగేషన్ చేసి ఫైనల్ చేయాలని తెలిపారు. క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ పోక్సో కేసులలో దరఖాస్తు రాగానే ఎలాంటి జాప్యం లేకుండా విచారణ జరిపి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనాలు కలిగి మరణించిన కేసులలో టెక్నాలజీ మరియు సీసీ కెమెరాల ద్వారా అట్టి వాహనాలను ట్రేస్ అవుట్ చేయాలని తెలిపారు. పెట్రోలింగ్ విజిబుల్ పోలింగ్ గ్రామాలను సందర్శించడం నిరంతరంగా జరగాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సస్పెక్టు కేడీలు బీసీలు పాత నేరస్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి సత్ప్రవర్తన గురించి కౌన్సిలింగ్ నిర్వహించాలని మరియు వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. పెండింగ్ ఉన్న మిస్సింగ్ కేసులలో ట్రేస్ అవుట్ చేయాలని తెలిపారు. ప్రజలకు యువకులకు డ్రగ్ గంజాయి సైబర్ నేరాలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు .ప్రతి నెల చివరి రోజున సివిల్



రైట్స్ డే రెవిన్యూ అధికారులతో కలసి నిర్వహించాలని చెప్పారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామస్తులతో మమేకమై వారి సాధకబాధకాలు విని వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, మరియు గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. హైదరాబాదులో ఉన్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు, నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు విద్యాసాగర్, వాసుదేవరావు, సీఐలు, శ్రీను, శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బిఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్, కోర్టు మానిటర్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, సిద్దిపేట డివిజన్ ఎస్ఐలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, అసిఫ్, గంగరాజు, హరీష్, పరుశరామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో ఘనంగా మస శివరాత్రి వేడుకలు.

సంగారెడ్డి మేజర్ న్యూస్....స్థానిక బసవేశ్వర మందిరంలో వీరశైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో మాస శివరాత్రి వేడుకలు నిర్వహించారు , అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశం,వీరు,వైద్యనాథ్,నర్సింల,నాగు, మరియు మహిళా సభ్యులు అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ,శశికళ, శిరీష, పల్లవి ,సంధ్యా ,రమా ,స్వాతి సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి, లలిత సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 16 వ వార్డులో తడి. పొడి చెత్త పై అవగాహన



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రా మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులో శనివారం ఉదయం కాలనీవాసులకు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి చెత్త బండ్ల వేయాలని అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు చింతల మధు, భాస్కర్ ఆధ్వర్యంలో కాలనీవాసులకు అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలంటే తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి చెత్తబుట్టల వేసి చెత్తబుట్టలో వేసినట్లయితే అందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని తడి చెత్త పొడి చెత్త ఒక దగ్గర కలపడం వల్ల రోగాలు వ్యాపించి ఆరోగ్యము ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదురవుతాయని, కాబట్టి తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి చెత్త బండిలో వేస్తే ముఖ్యంగా చిన్నపిల్లల నుండి ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రతి ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకోవాలి ప్లాస్టిక్ వాడవద్దు వీటికి దూరంగా ఉన్నట్టయితే అందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని చింతల మధు తెలిపారు, కార్యక్రమంలో ఇర్ఫాన్. వినోద్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంజయ్ కుమార్ మృతి



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్.... ప్రమాదవశాత్తు ఇంట్లో కాలు జారి పడిన దినపత్రిక సంగారెడ్డి మున్సిపాలిటీ రిపోర్టర్ సంజయ్ కుమార్ మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఇంట్లో కాలు జారి కింద పడడంతో తలకు తీవ్ర గాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు సంజయ్ ను జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి తలలో రక్తపు గడ్డ (బ్లడ్ క్లాట్) ఏర్పడినట్టు గుర్తించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.చికిత్స పొందుతూ సంజయ్ చివరికి ప్రాణాలు కోల్పోయారు. గతంలో 10 సంవత్సరాలపాటు వేర్వేరు పత్రికలలో సంగారెడ్డి మున్సిపాలిటీ రిపోర్టర్‌గా సేవలందించిన సంజయ్, గత రెండేళ్లుగా దిశ పత్రికలో అదే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సంజయ్ మృతిపట్ల దిశ సిబ్బంది, ఇతర మీడియా ప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, సన్నిహితులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# కొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయంలో కొవ్వొత్తుల ర్యాలీ



ములుగు మేజర్ న్యూస్ : కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ములుగు, సిద్దిపేట జిల్లా, తెలంగాణ, విశ్వవిద్యాలయం పరిపాలన కార్యాలయం ములుగులో ఈరోజు ఏప్రిల్ 22 న జరిగిన జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ పచ్చిక బయళ్లలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (TRF)తో అనుబంధంగా ఉన్న దారుణమైన ఉగ్రవాద దాడిలో 28 మంది అమాయకులు మరణించారు 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడిని వ్యతిరేకిస్తూ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ డి దండా రాజిరెడ్డి విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి ఘన నివాళులు ఆయన అర్పించారు. ఆ ప్రదేశంలో గుమిగూడిన హిందూ పర్యాటకుల బృందంపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు కాల్పులు జరపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి రిజిస్టర్ డాక్టర్ ఏ భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ చీనా నాయక్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ డి లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ మరియు డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ సురేష్ కుమార్, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం. రాజశేఖర్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, కన్సల్టెంట్ డాక్టర్ కే వీరాంజనేయులు, టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ వీణ జోషి, డాక్టర్ ఎస్ మల్లేష్ మరియు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ జి. సతీష్ మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.